APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 218 | పేజీలు : 04 వెల రూ. 2/- | సోమవారం 28-09-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 218 | PAGES : 04 PRICE : 2 | MONDAY 28 SEPTEMBER 2026

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

## విజయవాడలో సచివాలయ
# ఉద్యోగుల ధర్నా

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- విజయవాడలో స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ధర్నా చేపట్టారు
- ధర్నా చౌక్ వద్దకు పెద్ద సంఖ్యలో సచివాలయ సిబ్బంది చేరుకుని నిరసన తెలిపారు
- విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత
- ధర్నా చౌక్‌కు వెళ్లకుండా ఉద్యోగులను అడ్డుకున్న పోలీసులు, పలువురి అరెస్ట్
- ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి హామీ
- రాజకీయ లబ్ధి కోసమే కొందరు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపణ
- లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని ఉద్యోగుల స్పష్టీకరణ



**అమరావతి :** పదోన్నతులు కల్పించడం సహా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇవాళ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడ ధర్నా చౌక్ వద్దకు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అడ్డుకోవడంతో అలంకార్ కూడలి వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. అక్కడికి చేరుకున్న పోలీసులు బలవంతంగా వారిని తరలించేందుకు యత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలో ఉద్యోగులు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కొంతమంది మహిళా ఉద్యోగులను బలవంతంగా వాహనాలు ఎక్కించినా వారిలో పలువురు బస్సు కిటికీల్లో నుంచి కిందికి దూకేశారు. మరికొంతమందిని తరలించాలని చూసినా వాహనాలకు ఉద్యోగులు అడ్డుపడ్డారు. దీంతో చేసేది లేక పోలీసులు చేతులెత్తేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ఇవ్వాల్సిన పదోన్నతులతో పాటు ఇతర అంశాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎంత చెప్పినా వారు వినకపోవడంతో యూనియన్ నాయకులు, సచివాలయ ఉద్యోగులను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలించారు. "గత ఏడు సంవత్సరాల క్రితం సచివాలయ ఉద్యోగులుగా రిక్రూట్ అయ్యాం. ఇప్పటికీ మా ప్రమోషన్లపై ఎలాంటి స్పష్టత లేదు. ఎన్నిసార్లు అధికారులను - మిగతా 2 లో



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలే
## లక్ష్యంగా 'చిప్' ప్రణాళిక

- రానున్న ఐదేళ్లలో క్షేత్రస్థాయి సమస్యలను చక్కదిద్ది, వైద్య రంగాన్ని బలోపేతం చేయడంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది
- ఈ క్రమంలోనే 'క్యాపిటల్ హెల్త్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్' 2026-2031ను రూపొందించింది

**అమరావతి :** ప్రాణాంతక క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స కోసం రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితికి చెక్ పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఆసుపత్రుల్లో భవనాలు, మౌలిక వసతులు, వైద్య సిబ్బంది కొరతను శాశ్వతంగా పరిష్కరించేలా సమగ్ర - మిగతా 2 లో

## ఈ నెల 29న రామాపురంలో
## చంద్రబాబు, పవన్ పర్యటన



- ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు

**అమరావతి :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. - మిగతా 2 లో

## ఉగ్రవాదంపై
# భారత్ ఉక్కుపాదం



- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను గుర్తుచేసిన ప్రధాని మోదీ
- 138వ మన్ కీ బాత్ కార్యక్రమం
- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని వెల్లడి
- జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు

**ఢిల్లీ :** ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని తెలిపారు. ఉగ్రవాదానికి బలమైన, నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందనే విషయాన్ని భారత్ స్పష్టం చేసిందని తెలిపారు. 2016 పాకిస్థాన్‌లో - మిగతా 2 లో

# భారత రైల్వేలో కొత్త శకం

- దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం




**ఢిల్లీ :** భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## ఆగస్టులో భారత్‌లో
# 62 విద్వేష ఘటనలు

- సియాసత్.కామ్ నెలవారీ ట్రాకర్‌లో వెల్లడి
- ముస్లింలు, క్రిస్టియన్లు, దళితులే ప్రధాన లక్ష్యం
- ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్‌లో అత్యధిక కేసులు
- భౌతిక దాడులు, ప్రార్థనలకు ఆటంకాలు, విద్వేష ప్రసంగాలు నమోదు

2 లో..

# నేటి నుంచి బ్యాంకులు బంద్

- నిలిచిపోయే సేవలు ఏమిటి కొనసాగేవి ఏవి
- సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె
- 5 రోజుల పని వారం, పెన్షన్ తదితర డిమాండ్లతో సమ్మెకు పిలుపు
- ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నిలిచిపోనున్న నగదు, చెక్ సేవలు
- యూపీఐ, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలకు అంతరాయం ఉండదు




**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులకు ఇది ముఖ్యమైన సమాచారం. 'యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్' (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మూడు రోజుల పాటు సమ్మెకు దిగుతున్నాయి. సెప్టెంబర్ 28 (సోమవారం) నుంచి సెప్టెంబర్ 30 (బుధవారం) వరకు ఈ సమ్మె జరగనుంది. దీంతో బ్యాంకు బ్రాంచులలో అందించే పలు కీలక సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలన్నది బ్యాంకు యూనియన్ల ప్రధాన డిమాండ్‌గా ఉంది. దీంతో పాటు పెన్షన్ ప్రయోజనాల్లో మార్పులు, ఇతర సర్వీస్ సంబంధిత సమస్యలను - మిగతా 2 లో



## బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసింది

- తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురుచూస్తోంది
- బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
- సూర్యాపేట జిల్లాలో 3 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు
- నియోజకవర్గంలో లక్షకుపైగా కొత్త కార్డుల పంపిణీ

బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురు చూస్తోందని పేర్కొన్నారు. నిస్సందేహంగా రాహుల్ ప్రధాని కానున్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు (ఆదివారం) సూర్యాపేట - మిగతా 2 లో

## అన్నీ ఇచ్చినా
# 'ఆబ్సెంట్' జాబితాలోకి



- అడిగితే కొత్తగా అప్లై చేసుకోవాలంటూ ఉచిత సలహాలు
- సర్‌లో భాగంగా బీఎల్‌వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చినా సమస్యలు తలెత్తుతున్నాయి
- చిరునామా దొరకలేదంటూ అనేకమంది పేర్లను ఏఎస్‌డీడీ జాబితాలో చేరుస్తున్నారు
- ఇదేమిటని ప్రశ్నిస్తే కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలంటూ బీఎల్‌వోలు ఉచిత సలహాలిస్తున్నారు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఉప్పుగూడకు చెందిన ఓ కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉన్నారు. వారు ప్రత్యేక - మిగతా 2 లో

## విజయదశమి నాటికి
# మెట్రో స్వాధీనం!

- అధికారులకు లక్ష్యం విధించిన ప్రభుత్వం
- మెట్రో స్వాధీన ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది
- విజయదశమి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సర్కారు లక్ష్యం విధించింది
- రుణ సమీకరణ యత్నాలు ఫలించనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలేమిటనే దానిపై ఆలోచన చేస్తోంది



**హైదరాబాద్ :** విజయదశమి నాటికి మెట్రో మొదటిదశ స్వాధీనం చేసుకునే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించింది. కేంద్రం సూచించినట్లుగా మెట్రో ఈ బాధ్యతను ఎస్‌బీఐ క్యాప్స్‌కు ఇదివరకే అప్పగించింది. ఈ సంస్థ గుజరాత్ గిఫ్ట్‌సిటీ, ముంబయిలోని బ్యాంకులతో సంప్రదింపులు జరిపింది. కానీ బ్యాంకులు చెప్పే వడ్డీ రేటే ప్రధాన సమస్యగా మారింది. మెట్రోను స్వాధీనం చేసుకోవాలంటే పలు బ్యాంకుల నుంచి ఎల్అండ్‌టీ సంస్థ తీసుకున్న రూ.13,600 కోట్ల రుణాలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ రుణాలపై సరాసరిన ఏడెనిమిది శాతం వరకు వడ్డీ ఉన్నందున అంతకంటే - మిగతా 2 లో

# బాలుడి ప్రాణాల కోసం పోరాటం..

# దేవనకొండ పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

- 19 నెలల రేవంత్ నాయుడు వెంటిలేటర్‌పై.. 5 రోజులుగా మృత్యువుతో పోరాటం
- 45 రోజుల క్రితమే పారిశుధ్య సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కుటుంబం
- కాలువలు, దోమలు, పందుల సమస్యలపై తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలి
- చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై జిల్లా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న అత్యవసర వైద్యం
- బాలుడి ఇంటి పరిసరాలను పరిశీలించి మందులు పిచికారీ చేసిన ఆరోగ్యశాఖ అధికారులు
- ముందుగా తెలియజేసిన పారిశుధ్య సమస్యలపై అధికారులు స్పందించాల్సిన అవసరం
- దేవనకొండలో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి
- ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా యంత్రాంగం స్పందించాలని కోరుతున్న కుటుంబ సభ్యులు





**దేవనకొండ, సెప్టెంబర్ 27 (స్ఫూర్తి పత్రిక):**ఒక చిన్నారి ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతున్నాడు.. ఒక కుటుంబం కన్నీళ్లతో తమ బిడ్డ కోసం ఎదురుచూస్తోంది.. మరోవైపు గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.లి దేవనకొండ గ్రామానికి చెందిన 19 నెలల బాలుడు లిబోయ రేవంత్ నాయుడులి తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురై ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. నాలుగు రోజులుగా బాలుడికి అత్యవసర వైద్యం కొనసాగుతున్న నేపథ్యంలో కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.చిన్న వయసులోనే బాలుడి ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. జ్వరం వచ్చిన కొద్దిసేపటికే పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో తొలుత దేవనకొండ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం బాలుడు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### చిన్నారి పరిస్థితిపై కుటుంబంలో తీవ్ర ఆందోళన

రేవంత్ నాయుడు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దే ఉంటూ వైద్యుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. తమ కుమారుడికి అవసరమైన అత్యున్నత వైద్య సేవలు అందించి ఎలాగైనా ఆరోగ్యంగా ఇంటికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.బాలుడి తండ్రి, జర్నలిస్టు లిబోయ నరసనాయుడులి మాట్లాడుతూ.. తమ కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడికి అందుతున్న వైద్య సేవలు కొనసాగుతున్నాయని, వైద్యులు బాలుడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

### 45 రోజుల క్రితమే సమస్యలు అధికారుల దృష్టికి

ఈ ఘటన నేపథ్యంలో దేవనకొండ గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులపై మరోసారి దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. బాలుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని కాలువలు సక్రమంగా శుభ్రం కాకపోవడం, పందుల సంచారం, దోమల బెడద వంటి సమస్యలను సుమారు లి45 రోజుల క్రితమేలి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దేవనకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి లిశంకరమ్మలి దృష్టికి కూడా పారిశుధ్య సమస్యలను తీసుకెళ్లినట్లు బోయ నరసనాయుడు తెలిపారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుగానే అధికారులకు తెలియజేసినప్పటికీ, వాటిపై నిరంతర పర్యవేక్షణ, పూర్తి స్థాయి పారిశుధ్య చర్యలు ఎంతవరకు జరిగాయనే అంశంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది.ఇదే కాకుండా గతంలోనూ గ్రామంలోని పలు ప్రజా సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రజలు సమస్యలను ముందుగానే తెలియజేస్తున్న సమయంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు తీవ్ర రూపం దాల్చకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.




### పారిశుధ్యం.. ప్రజారోగ్యానికి తొలి రక్షణ

గ్రామంలోని కాలువలు సక్రమంగా శుభ్రం చేయకపోవడం, మురుగు నీరు నిలిచిపోవడం, దోమల సమస్య, పందుల సంచారం వంటి అంశాలు ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించినవే. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారిపై పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం.అందువల్ల దేవనకొండలోని పారిశుధ్య పరిస్థితులను అధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే పరిశీలించకుండా, నిరంతరం పర్యవేక్షించే విధానం ఉండాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామంలోని ప్రధాన కాలువలు, వీధులు, మురుగు నీరు నిలిచే ప్రాంతాలు, చెత్త పేరుకుపోయే ప్రదేశాలు, దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### రేవంత్ అనారోగ్యానికి కారణం వైద్యులు నిర్ధారించాలి

ఇక్కడ ఒక ముఖ్యమైన అంశాన్ని స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. బాలుడు రేవంత్ నాయుడు తీవ్ర అనారోగ్యానికి గురికావడానికి గ్రామంలోని పారిశుధ్య సమస్యలే కారణమని ఇప్పటివరకు వైద్యపరంగా నిర్ధారణ కాలేదు. బాలుడి అనారోగ్యానికి అసలు కారణం ఏమిటనేది వైద్య పరీక్షలు, సంబంధిత వైద్యుల నిర్ధారణ ద్వారా మాత్రమే తేలాల్సి ఉంటుంది.అయితే ఒక చిన్నారి తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో ఇప్పటికే ఉన్న పారిశుధ్య సమస్యలను అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం మాత్రం ఉంది. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సమస్యలను నియంత్రించే అవకాశం ఉంటుంది.

### ఇంటి పరిసరాలను పరిశీలించిన ఆరోగ్యశాఖ

బాలుడు తీవ్ర అస్వస్థతకు గురైన నేపథ్యంలో కర్నూలు నుంచి సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులు దేవనకొండలోని బాలుడి ఇంటిని, పరిసర ప్రాంతాలను పరిశీలించి మందులు పిచికారీ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ చర్యను గ్రామంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు. బాలుడి ఇంటి పరిసరాలకే పరిమితం కాకుండా గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను ఆరోగ్యశాఖ, పంచాయతీ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు మురుగు కాలువలను శుభ్రం చేయడం, నిల్వ నీటిని తొలగించడం, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, పందుల సంచారాన్ని నియంత్రించడం వంటి చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కోరుతున్నారు.

### ఫిర్యాదు చేసిన తర్వాత ఏం జరిగింది?

ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తర్వాత సంబంధిత శాఖలు ఏ చర్యలు తీసుకున్నాయి? సమస్య ఉన్న ప్రాంతాలను ఎప్పుడు పరిశీలించారు? కాలువల శుభ్రత ఎప్పుడు చేపట్టారు? దోమల నియంత్రణ చర్యలు ఎన్ని సార్లు చేపట్టారు పందుల సంచారాన్ని నియంత్రించేందుకు ఏమైనా చర్యలు తీసుకున్నారా? వంటి ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.ప్రజలు సమస్యను చెప్పిన తర్వాత దానిని నమోదు చేయడం మాత్రమే కాకుండా, సమస్య పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షించే వ్యవస్థ ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**"సమస్య చెప్పినప్పుడే చర్యలు తీసుకోవాలి.. పరిస్థితి విషమించే వరకు వేచి చూడొద్దు"**

### దేవనకొండ ప్రజలు ఇప్పుడు ఇదే కోరుతున్నారు.

గ్రామంలో పారిశుధ్య సమస్యలు ఉన్నాయని ప్రజలు ముందుగానే తెలియజేస్తే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలి. ఒక సమస్యపై ఫిర్యాదు వచ్చినప్పుడు దాని తీవ్రతను అంచనా వేసి అవసరమైన శాఖలను సమన్వయం చేసి పరిష్కారం చూపాలి.ప్రజారోగ్యానికి సంబంధించిన సమస్యలను చిన్నవిగా చూడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో దోమల సమస్య, మురుగు నీరు, చెత్త, పందుల సంచారం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని కోరుతున్నారు.

### ముఖ్యమంత్రి.. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్పందించాలి

ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న 19 నెలల చిన్నారి రేవంత్ నాయుడు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని తండ్రి లిబోయ నరసనాయుడులి విజ్ఞప్తి చేస్తున్నారు.చిన్నారికి అవసరమైన అత్యున్నత వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందేలా జిల్లా యంత్రాంగం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అదేవిధంగా దేవనకొండ గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించాలని కోరుతున్నారు.

### దేవనకొండలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి

గ్రామంలోని ప్రధాన కాలువలన్నింటినీ పరిశీలించి శుభ్రం చేయాలని, మురుగు నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. దోమల నియంత్రణ చర్యలను క్రమం తప్పకుండా చేపట్టడంతో పాటు పందుల సంచారం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పారిశుధ్య పనులు జరిగినట్లు కాగితాల్లో నమోదు చేయడం కంటే క్షేత్రస్థాయిలో వాస్తవంగా పనులు పూర్తయ్యాయా లేదా అన్నది అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు అంటున్నారు.

### ప్రజల ముందస్తు సమాచారానికి విలువ ఇవ్వాలి

ప్రజలు తమ ప్రాంతంలోని సమస్యలను అధికారులకు తెలియజేయడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తున్నారు. అలాంటి సమాచారాన్ని అధికారులు కూడా ప్రాధాన్యంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అనేక సమస్యలను ముందుగానే నియంత్రించవచ్చు.దేవనకొండలో ప్రస్తుతం చోటుచేసుకున్న ఈ పరిస్థితి నేపథ్యంలో గ్రామ పారిశుధ్యంపై మరోసారి సమగ్ర దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. బాలుడి అనారోగ్యానికి కారణాన్ని వైద్యులు నిర్ధారించాల్సి ఉన్నప్పటికీ, గ్రామంలో ఉన్న ప్రజారోగ్య సంబంధిత సమస్యలను మాత్రం ఇకపై నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఒక చిన్నారి ఆసుపత్రిలో..
### ఒక గ్రామం సమాధానం కోసం ఎదురుచూపు

రేవంత్ నాయుడు త్వరగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. అదే సమయంలో దేవనకొండలోని పారిశుధ్య సమస్యలపై అధికారులు తక్షణమే దృష్టి సారించి సమగ్ర చర్యలు చేపట్టాలని కోరుతున్నారు .ప్రజలు ముందుగానే చెప్పిన సమస్యపై అధికారులు సకాలంలో స్పందిస్తే ఎన్నో ఇబ్బందులను నివారించవచ్చు. సమస్య తీవ్రతరం అయిన తర్వాత స్పందించడం కంటే.. సమస్య కనిపించిన వెంటనే పరిష్కరించడం ప్రజారోగ్య పరిరక్షణలో కీలకం.ఒక చిన్నారి ఆరోగ్య పరిస్థితి గ్రామమంతటినీ కలచివేస్తున్న వేళ.. దేవనకొండ పారిశుధ్యంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, గ్రామ ప్రజలకు భరోసా కల్పించే స్థాయిలో తక్షణ చర్యలు చేపట్టాల్సిన సమయం ఇదే.

## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను
## ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం

పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు.నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి.బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %ాఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది.ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ూఖవ్ఎ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# 23 వేల స్థాయికి నిఫ్టీ

ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి.ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది.ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి.దీంతో బీఎస్ఈలో లిట్కస్టెన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిట్కస్టెన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది.టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి.మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది.

# ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి?

ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు?

దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేధో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది.1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఈ సిరాను వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు.

# ఈపీఎఫ్ సొమ్మును ఎలా పొందాలి.. ఉద్యోగం వీడినవారు ఏం చేయాలి



ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనేది ఓ ప్రభుత్వ పథకం. రిటైర్మెంట్ తర్వాత వేతన జీవులకు సామాజిక భద్రత కల్పించడం కోసం ఉద్దేశించినది. ఉద్యోగాలు మారుతున్నప్పుడు.. ప్రస్తుత సంస్థ నుంచి కొత్త సంస్థకు మన ఈపీఎఫ్‌ను బదిలీ కూడా చేసుకోవచ్చు. అయితే ఉద్యోగం వీడిన తర్వాత మీ ఈపీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే తప్పక రెండు నెలలు వేచి ఉండాల్సిందే. కాగా, నిబంధనల ప్రకారం ఈ సమయంలో నెల రోజులపాటు నిరుద్యోగులుగా ఉంటే వారి ఈపీఎఫ్ సొమ్ములో 75 శాతం, రెండు నెలలు ఉద్యోగం దొరక్కపోతే మిగతా ఆ 25 శాతం సొమ్మునూ ఉపసంహరించుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ విత్‌డ్రాయల్స్.. మీ ఉద్యోగ కాలం, ఇతరత్రా ఆదాయ వనరుల ఆధారంగా వర్తించే పన్నులకు లోబడి ఉంటాయి.ఐదేండ్లు కాకముందే మీ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును తీసుకోవాలనుకుంటే పన్నులు వర్తిస్తాయి. అలా కాకుండా ఫామ్ 31 ద్వారా మీ పాత సంస్థ నుంచి కొత్త సంస్థలోకి ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుంటే కొంత కాలం తర్వాత సీనియారిటీ పెరిగి పన్నుల నుంచి తప్పించుకోవచ్చు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలతో మీ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను జత చేసుకుంటే ఆన్‌లైన్ విత్‌డ్రాయల్స్ సులభతరంగా ఉంటాయి.ఆన్‌లైన్‌లో మీ ఈపీఎఫ్ ఉపసంహరణ ఇలా..తొలుత యూఏఎన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి మీ యూఏఎన్ మెంబర్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి.'ఆన్‌లైన్ సర్వీసెస్' ట్యాబ్‌పై క్లిక్ చేసి, మీకు అవసరమైన ఈపీఎఫ్ అడ్వాన్స్ విత్‌డ్రాయల్ ఫామ్‌ను పొందడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి 'క్లెయిమ్ (ఫామ్-31, 19, 10సీ, 10డీ)' ఎంచుకోండి.స్క్రీన్‌పై మీ సభ్యత్వ వివరాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మీ బ్యాంక్ ఖాతా నెంబర్‌లోని చివరి 4 నెంబర్లను ఎంటర్ చేసి, 'వెరిఫై'పై క్లిక్ చేయండి. ఆపై మరింత ముందుకెళ్లేందుకు 'యెస్'పై క్లిక్ చేయండి.'ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం ప్రొసీడ్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి.కొద్దిమేరకే నిధుల్ని తీసుకోవాలనుకుంటే 'పీఎఫ్ అడ్వాన్స్ (ఫామ్ 31)'ను ఎంచుకోండి.ఓ కొత్త ఫామ్ తెరుచుకుంటుంది. అందులో మీ అవసరాన్ని తెలియజేయాలి.సర్టిఫికేషన్‌పై టిక్ చేసి, మీ దరఖాస్తును సమర్పించాలి.ఈ సందర్భంగా మీరు నింపిన ఈపీఎఫ్ క్లెయిమ్ ఫామ్‌లో వివరాలకు అనుగుణమైన ధ్రువపత్రాలను జత చేయాల్సి రావచ్చు.ఒక్కసారి మీ విత్‌డ్రాయల్ విజ్ఞప్తి ఆమోదం పొందితే, మీ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదు మీరు సూచించిన బ్యాంక్ ఖాతాలో 15-30 రోజుల్లో జమవుతుంది.ఈ మేరకు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

# సరికొత్త శిఖరాలకు సూచీలు



## 23,000కు చేరువలో నిఫ్టీ
## మళ్లీ 75,000 ఎగువన సెన్సెక్స్
## మార్కెట్లకు ఆర్‌బీఐ డివిడెండ్ జోష్

ముంబై: స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సరికొత్త ఉన్నత శిఖరాలను అధిరోహించాయి. గత ఆర్థిక సంవత్సరానికిగాను ఆర్‌బీఐ కేంద్ర ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో డివిడెండ్ ప్రకటించడం మార్కెట్ వర్గాల్లో ఉత్సాహం పెంచింది. బ్యాంకింగ్, ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో షేర్లలో మదుపరులు భారీగా కొనుగోళు జరిపారు. దాంతో సెన్సెక్స్ 1,196.98 పాయింట్ల లాభంతో 75,418.04 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠ ముగింపును నమోదు చేసింది. ఈ జనవరి 29 తర్వాత ఒక రోజులో సూచీకిది అతిపెద్ద లాభం. అంతేకాదు, ఒకదశలో సెన్సెక్స్ 1,278.85 పాయింట్ల వరకు ఎగబాకి 75,499.91 వద్ద ఆల్‌టైం ఇంట్రాడే రికార్డునూ నమోదు చేసింది. నిఫ్టీ విషయానికొస్తే ఒకదశలో 395.8 పాయింట్లు పెరిగి 22,993.60 వద్ద సరికొత్త ఇంట్రాడే గరిష్ఠాన్ని, చివరికి 369.85 పాయింట్ల లాభంతో 22,967.65 వద్ద ఆల్‌టైం రికార్డు ముగింపును నమోదు చేసింది. కొనుగోళ్ల జోరుతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.28 లక్షల కోట్లకు పైగా పెరిగి సరికొత్త జీవనకాల గరిష్ఠ స్థాయి రూ.420.22 లక్షల కోట్లకు (5.05 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. అలాగే, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటైజేషన్ తొలిసారిగా 5 లక్షల కోట్ల డాలర్ల (రూ.416.57 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది. ఛానల్ ఫాలో అవ్వండి30లో 27 లాభపడ్డాయ్.. : సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 27 లాభపడ్డాయి. ఎల్ అండ్ టీ షేరు 3.64 శాతం వృద్ధితో సూచీ టాప్ గెయి నర్‌గా నిలిచింది. ఎం అండ్ ఎం, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకీ షేర్లు సైతం మూడు శాతానికి పైగా పెరిగాయి.

### అదానీ షేర్లు జిగేల్

వరుసగా రెండో రోజూ అదానీ గ్రూప్ షేర్లు ర్యాలీ తీశాయి. గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 8 శాతం పుంజుకుంది. ఈ కంపెనీని సెన్సెక్స్‌లో చేర్చవచ్చన్న అంచనాలు ఇందుకు దోహదపడ్డాయి. కాగా, ఎన్‌డీటీవీ 7.56 శాతం, అదానీ పోర్ట్స్ 4.72 శాతం, ఏసీసీ 2.86 శాతం, అదానీ పవర్ 2.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 2.30 శాతం, అంబుజా సిమెంట్స్ 2.09 శాతం, అదానీ విల్మర్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు ఒక శాతానికి పైగా పెరిగాయి. దాంతో గ్రూప్‌లోని 10 లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.17.23 లక్షల కోట్లకు చేరుకుంది. బుధవారం గ్రూప్ మార్కెట్ క్యాప్ 20,000 కోట్ల డాలర్ల (రూ.16.9 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది.

### సెన్సెక్స్‌లోకి అదానీ ఎంటర్‌ప్రైజెస్

తొలిసారిగా అదానీ గ్రూప్ కంపెనీ సెన్సెక్స్‌లో చోటు దక్కించుకోబోతోంది. సెన్సెక్స్ జాబితా నుంచి విప్రోను తొలగించి, దాని స్థానంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను చేర్చే అవకాశం ఉంది. శు క్రవారం నిర్వహించనున్న అర్ధ వార్షిక సమీక్షలో బీఎస్ఈ ఈ విషయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. జూన్ 21న సెన్సెక్స్ కంపెనీల సర్దుబాటు అమలులోకి రానుంది.

### గో డిజిట్ షేరు తొలిరోజు వృద్ధి 12 శాతం

గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ గురువారం షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్టింగ్ చేసింది. ఐపీఓ ధర రూ.272తో పోలిస్తే, బీఎస్ఈలో కంపెనీ షేరు 3.34 శాతం ప్రీమియంతో రూ.281.10 వద్ద లిస్టయింది. ఒకదశలో 15.44 శాతం వరకు పెరిగి రూ.314 స్థాయికి చేరిన షేరు ధర చివరికి 12.40 శాతం లాభంతో రూ.305.75 వద్ద ముగిసింది. తొలిరోజు ట్రేడింగ్ ముగిసేసరికి కంపెనీ మార్కెట్ విలువ రూ.28,043.46 కోట్లుగా నమోదైంది.

### భారీగా తగ్గిన బంగారం, వెండి

దేశీయంగా బంగారం ధరలు వరుసగా రెండో రోజూ తగ్గుముఖం పట్టాయి. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం ధర గురువారం రూ.1,050 తగ్గి రూ.73,550 వద్దకు దిగివచ్చింది. కిలో వెండి సైతం రూ.2,500 తగ్గుదలతో రూ.92,600కు పరిమితమైంది. అంతర్జాతీయంగా వీటి ధరలు తగ్గడమే ఇందుకు కారణం. ఇంటర్నేషనల్ కమోడిటీ ఎక్స్ఛేంజ్ సెంటర్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం మళ్లీ 2,400 డాలర్ల దిగువకు పడిపోయింది. ఒకదశలో రేటు 42 డాలర్లు తగ్గి 2,375 డాలర్ల వద్ద ట్రేడైంది. వెండి సైతం 30.80 డాలర్లకు దిగివచ్చింది.

### స్టెరిలైట్ వ్యాపార విభజనకు ఆమోదం

విద్యుత్ సరఫరా వ్యాపారాన్ని విభజించేందుకు తమ వాటాదారులు ఆమోదం తెలిపారని స్టెరిలైట్ పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ (ఎసటీపీఎల్) వెల్లడించింది. విభజించిన ట్రాన్స్‌మిషన్ వ్యాపారాన్ని స్టెరిలైట్ గ్రిడ్ 5 లిమిటెడ్‌లో చేర్చనున్నారు. గ్లోబల్ ప్రొడక్ట్స్, ఈపీసీ సేవల విభాగాలు మాత్రం ఎస్టీపీఎల్ పరిధిలో కొనసాగనున్నాయి.

# శాంసంగ్ చరిత్రలో భారీ సమ్మె!!




శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం చరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య. వేతన పెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలం కావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్ కు సిద్ధమవుతోంది. శాంసంగ్ 55 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్క రోజు సమ్మె జరిగింది. తాజాగా జూలై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు. సియోల్ కు 38 కిలోమీటర్ల దూరంలోని హ్వాసియోంగ్ లోని శాంసంగ్ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీలకు 5,000 మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యాన్ కుక్ బ్లూమ్ బర్గ్ న్యూస్ కు తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కన పెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు. 3% వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదట చెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28,000 మందికి పైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సెమీకండక్టర్ సిబ్బందికి ప్రథమార్ధం పనితీరు సంబంధిత బోనస్ లను ప్రకటించడం ద్వారా కార్మికుల స?మ్మె ప్రయత్నాన్ని భగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కాని వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్ఠంగా 75% గతంలో సాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగా ఉంది. కొరియాలోని అనేక ప్రముఖ కంపెనీలను పీడిస్తున్న గ్రౌండ్ అప్ కల్లోలాన్ని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎప్పుడో నివారించింది. శాంసంగ్ దివంగత చైర్మన్, ప్రస్తుత అధినేత జే వై లీ తండ్రి లీ కున్ హీ యూనియన్లు ఏర్పడకుండా నిరోధించడానికి ఎంతగానో ప్రయత్నించారు. ఇప్పుడు నేషనల్ శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ అనేది సుమారు 28,000 మందికి పైగా కార్మికులతో కంపెనీ యూనియన్లలో కెల్లా అతి పెద్దది.

# ఇండిగో లాభాలు రెట్టింపు




ఇండిగో కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్స రం నాలుగో త్రైమాసికం లో రూ.17,825.3 కోట్ల ఆదాయంపై రూ.1,894.8 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తేఇండిగో లాభాలు రెట్టింపున్యూఢిల్లీ: ఇండిగో కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్స రం నాలుగో త్రైమాసికం లో రూ.17,825.3 కోట్ల ఆదాయంపై రూ.1,894.8 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 26 శాతం మాత్రమే పెరిగినా, నికర లాభం మాత్రం మాత్రం రెండు రెట్లకుపైగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ రూ.71,200 కోట్ల ఆదాయంపై రూ.8,172.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం అన్ని త్రైమాసికాల్లోనూ లాభాలు నమోదు చేసినట్టు కంపెనీ సీఈఓ పీటర్ ఎల్బర్స్ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రద్దీగా ఉండే మార్గాల్లో బిజినెస్ క్లాస్ ప్రవేశపెట్టబోతున్నట్టు కంపెనీ తెలిపారు.

## మా కంపెనీకి జీతాలు పెరిగినయ్..’
# ఉద్యోగులకు ఎయిర్ ఇండియా

ఎయిర్ ఇండియా ఉద్యోగులకు ఆ కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా గురువారం తన ఉద్యోగులకు వార్షిక జీతాల పెంపును ప్రకటించింది. అలాగే పైలట్లకు వార్షిక పనితీరు బోనస్‌ను కూడా ప్రవేశపెట్టింది. వార్షిక జీతాల పెంపు ఏప్రిల్ 1,2024 నుంచి అమలు కానున్నట్లు ఎయిర్ ఇండియా సీహెచ్‌ఆర్‌ఓ రవీంద్ర కుమార్ జీపీ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ వ్యక్తిగత పనితీరు ఆధారంగా బోనస్ ప్రకటిసున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో, ఎయిర్‌లైన్ వృద్ధి, పరివర్తనకు బలమైన పునాదులు వేయడంలో కీలక మైలురాళ్లను సాధించిందని %జ ఎ=ా% రవీంద్ర కుమార్ తెలిపారు. ప్రయాణంలో భాగంగా, ఎయిర్ ఇండియా సమకాలీన వార్షిక పనితీరు అంచనా ప్రక్రియ రైజ్‌ను ప్రవేశపెట్టిందని.. ఉద్యోగుల కోసం సరళీకృత, మార్కెట్-పోటీ, ఉత్పాదకత-ఆధారిత పరిహార నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. కాగా 2023లో, వారసత్వ ఉద్యోగులకు పరిహారం, ఒప్పంద పునర్నిర్మాణం మాత్రమే జరిగింది. 2022 చివరిలో ప్రకటించిన ఐదు సంవత్సరాల పరివర్తన ప్రణాళిక కింద ఎయిర్ ఇండియా ఎయిర్‌లైన్స్ తనను తాను పునరుద్ధరించుకునే ప్రక్రియలో ఉంది. రెండేళ్ల క్రితం నష్టాల్లో ఉన్న విమానయాన సంస్థను టాటా గ్రూప్ టేకోవర్ చేసినప్పటి నుంచి ఎయిర్ ఇండియా సిబ్బందికి ఇది తొలి మదింపు ప్రక్రియఉద్యోగులలో పనితీరు-ఆధారిత, ప్రతిభ ఆధారిత గుర్తింపు సంస్కృతిని పెంపొందించడానికి పెద్ద ప్రయత్నాలలో భాగంగా ప్రతిభను ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి ఎయిర్ ఇండియా వేతన పెంపులను అందజేస్తోందని ఒక నివేదిక పేర్కొంది. కొత్త పనితీరు నిర్వహణ వ్యవస్థ (%=అంవ.ా×%) ఆధారంగా వార్షిక అంచనాలు, గ్రౌండ్ స్టాఫ్, క్యాబిన్ సిబ్బంది, పైలట్‌లతో సహా డిసెంబర్ 31, 2023కి ముందు చేరిన ఉద్యోగులందరికీ అందించింది కంపెనీ. ప్రస్తుతం ఎయిర్ ఇండియాలో దాదాపు 18,000 మంది ఉద్యోగులు ఉన్నారు. ఎయిర్ ఇండియా ప్రయాణికులకు ఊరట..విధుల్లో చేరిన సిబ్బంది2023-24 ఆర్థిక సంవత్సరానికి ఫిక్స్‌డ్ పే పెరగడంతో పాటు, కంపెనీ, వ్యక్తిగత పనితీరు ఆధారంగా ఎయిర్‌లైన్ తన పైలట్‌లకు వార్షిక లక్ష్య పనితీరు బోనస్‌ను ప్రవేశపెట్టినట్లు నివేదిక పేర్కొంది. టాటా గ్రూప్‌లో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, కనెక్ట్ (గతంలో ఎయిర్ ఏషియా ఇండియా), విస్తారా అనే నాలుగు విమానయాన సంస్థలు ఉన్నాయి.

# దేశంలో విరివిగా పెరిగిన చేపల వినియోగం తాజా అధ్యయనంలో వెల్లడి



కాలం మారుతున్నా కొద్ది ప్రజల ఆహార, అభిరుచుల్లో కూడా మార్పులు వస్తున్నాయి. గత పదిహేనేళ్ల కాలంలో దేశంలో చేపల వినియోగం 81 శాతం పెరిగింది. 2005లో 4.9 కిలోలుగా ఉన్న వార్షిక తలసరి వినియోగం 2021 నాటికి 8.89 కిలోలకు పెరిగినట్లు తాజాగా జరిగిన అధ్యయనం వెల్లడించింది. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ లాంటి ప్రభుత్వ విభాగాలతో కలిసి వరల్డ్ ఫిష్, ది ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఈ అధ్యయనం చేసింది. 2005-06 నుంచి 2020-21 నడుమ జరిగిన ఈ అధ్యయనంలో.. దేశంలో చేపల ఉత్పత్తి కూడా రెట్టింపై 14.164 మిలియన్ టన్నులకు చేరినట్లు తేలింది. దేశీయ వినియోగం 2005-2006లో 82.36 శాతం ఉండగా, 2019-2020 నాటికి 83.65 శాతానికి చేరింది. మిగతా మొత్తం ఆహారేతర అవసరాలకు, ఎగుమతులకు ఉపయోగించినట్లు వెల్లడైంది. ఇదిలావుంటే.. స్థానిక వినియోగానికి చేపలు, చేపల ఉత్పత్తుల దిగుమతి కూడా గణనీయంగా పెరిగినట్లు ఈ అధ్యయనం పేర్కొంది. స్థానికంగా లభించే, దిగుమతి చేసుకున్న చేపలను పరిగణనలోకి తీసుకుంటే.. దేశీయ మార్కెట్లో వినియోగించే చేపల మొత్తం పరిమాణం 120 శాతం పెరిగి 5.428 మిలియన్ టన్నుల నుంచి 11.924 మిలియన్ టన్నులకు పెరిగింది. తాజా అధ్యయనం ప్రకారం.. త్రిపురలో అత్యధికంగా చేపల వినియోగదారులు 99.35% ఉన్నారు. ఇక హర్యానాలో అత్యల్పంగా 20.55% మంది మాత్రమే చేపలను ఆహారంగా తీసుకుంటున్నారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, గోవాలలో చేపలు తినే జనాభా 90 శాతానికి పైగా ఉంది. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లలో ఈ గణాంకాలు 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. కేరళ (53.5%), గోవా (36.2%) రాష్ట్రాల్లో రోజూ చేపలే తినేవారు ఎక్కువగా ఉన్నారు. వారానికి ఒకరోజు చేపలు తినేవారు అస్సాం, త్రిపుర రాష్ట్రాల్లో అధికంగా 69 శాతం చొప్పున ఉన్నారు. దేశంలో వార్షిక తలసరి చేపల వినియోగం 2029 2030 నాటికి 19.8 కిలోలకు పెరుగుతుందని తాజా అధ్యయనం అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు కంటే చేపల వినియోగం వేగంగా పెరుగుతున్నట్లు పేర్కొంది. ప్రజల్లో ఆరోగ్యస్పృహ విస్తరించడం ఇందుకు కారణంగా పరిశోధకులు అంచనా వేశారు. భారత్‌లో చేపలకు పెరుగుతున్న డిమాండుతో ప్రపంచంలో చేపలను అత్యధికంగా వినియోగిస్తున్న మూడో దేశంగా ఉన్నదని, అయితే ప్రపంచవ్యాప్తంగా చేపల సగటు వినియోగంతో పోల్చితే మనమింకా వెనుకబడే ఉన్నామని %×జూా=% డైరెక్టర్ జనరల్ హిమాంశు పాఠక్ తెలిపారు.

# ఇక టాటాసన్స్ కంట్రోల్‌లోనే ‘టాటా ప్లే’..!




టాటా సన్స్ అనుబంధ సంస్థ టాటా ప్లేలో తన వాటాను పెంచుకున్నది. మరోవైపు ఇందులో భాగస్వామ్య సంస్థగా ఉన్న మరో ఎంటర్ టైన్ మెంట్ సంస్థ డిస్నీ.. టాటా ప్లేలో పూర్తి వాటాలను టాటా సన్స్‌కు అప్పగించేందుకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు, అమెరికా కేంద్రంగా పని చేస్తున్న వాల్ట్ డిస్నీ.. భారత్‌లో తన కార్యకలాపాలను రిలయన్స్ ఇండస్ట్రీస్ సారథ్యంలోని జియోలో విలీనం చేస్తున్నది. ఆ వ్యాపారాలపై కేంద్రీకరించేందుకే టాటా ప్లేలోని తన పూర్తి వాటాలను డిస్నీ వదిలేసుకున్నది. టాటా ప్లేలో టాటా సన్స్ తన వాటాను గత నెలలో 70 శాతానికి పెంచేసుకున్నది. సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడుల సంస్థ టెమాసెక్ నుంచి 100 మిలియన్ డాలర్లకు 10 శాతం వాటా సొంతం చేసుకుంది. దీని తర్వాత టాటా ప్లే, టాటా గ్రూప్ మధ్య 70:30 జాయింట్ వెంచర్ గా మారిపోయింది. తాజాగా చేసుకున్న ఒప్పందం ప్రకారం టాటా ప్లేలోని మిగతా 30 శాతం వాటాలనూ టాటా సన్స్ కు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతో టాటా ప్లే పూర్తిగా టాటా సన్స్ అనుబంధ సంస్థగా మారిపోనున్నది.

# ఐఆర్‌సిటిసి అందిస్తోన్న ఒడిశా టూర్ ప్యాకేజీ వివరాలివే..!

ఒడిశాలో ప్రసిద్ధిచెందిన ప్రదేశాలు చాలానే ఉన్నాయి. ఇక, ఇందులో పుణ్యక్షేత్రాలకు కొదవే లేదు. ఒడిశా రాష్ట్రంలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను చూడాలనుకునేవారికి ఐఆర్‌సిటిసి ఓ సరికొత్త టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టూర్ ప్యాకేజీ మొత్తం మూడు రోజులు ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీ భువనేశ్వర్ నుంచి రోడ్డు మార్గంలో ఉంటుంది. ఈ ప్యాకేజీలో భాగంగా ఇందులో ప్రముఖ దేవాలయాలు కోణార్క్, పూరి సందర్శన, చిలికా లేక్, బీచ్‌లను సందర్శించేయొచ్చు. ఇక, ఈ ప్యాకేజీ ఎక్సోటిక్ ఒడిశా పేరిట ప్రారంభమైంది. 10760 రూపాయలతో ఈ టూర్ ప్యాకేజీ ప్రారంభమవుతుంది. ప్రతి రోజూ ఈ టూర్ పర్యాటకులకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్యాకేజీ వివరాలు తెలుసుకుందాం పదండి..టూర్ ప్యాకేజీ వివరాలు..ఒక్కో వ్యక్తి ధర (ఒకటి నుంచి ముగ్గురు వ్యక్తులు)సింగిల్ ఆక్యుపెన్సీ రూ.26870 చెల్లించాల్సి ఉంటుంది. డబుల్ ఆక్యుపెన్సీ అయితే రూ.14365 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ కీ రూ.10655 గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ.7005 చెల్లించాలి. చైల్డ్ వితవుట్ బెడ్(5-11) రూ.5630 చెల్లించాల్సి ఉంటుంది. ఒక్కో వ్యక్తి ధర (నలుగురు నుండి ఆరుగురు వ్యక్తులు)డబుల్ ఆక్యుపెన్సీ రూ.12200 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ రూ.10760గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ. 3645 చెల్లించాల్సి ఉంటుంది. చైల్డ్ వితవుట్ బెడ్(5-11 ) రూ.3645 చెల్లించాలి. ఒక్కో వ్యక్తికి టిక్కెట్ వివరాలు... (07 నుండి పది మంది వ్యక్తులు)డబుల్ ఆక్యుపెన్సీ రూ.11450 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ అయితే రూ.10005 గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ.3460 చైల్డ్ వితవుట్ బెడ్(5-11) రూ.3460 చెల్లించాల్సి ఉంటుంది. మూడు రోజుల టూర్ షెడ్యూల్..ఈ టూర్‌లో భాగంగా మొదటి రోజు ఉదయం భువనేశ్వర్ విమానాశ్రయం/రైల్వే స్టేషన్ నుంచి పర్యాటకులను పికప్ చేసుకుని కోణార్క్ మీదుగా పూరికి బయలుదేరుతారు. అనంతరం




అక్కడ కోణార్క్ సూర్య దేవాలయం, చంద్ర భాగ బీచ్ వంటి ప్రదేశాల సందర్శన ఉంటుంది. ప్రయాణికుల సొంత ఖర్చుతోనే మధ్యాహ్న భోజనం చేయాల్సి ఉంటుంది. అనంతరం పూరీకి వెళ్లి హోటల్‌లో డ్రాప్ చేయాల్సి ఉంటుంది. రాత్రి భోజనం, స్టేయింగ్ అక్కడే హోటల్‌లో ఉంటుంది. ఇక, రెండో రోజు పర్యటనలో భాగంగా ఉదయం అల్పాహారం ముగించుకుని పూరి జగన్నాథ ఆలయ దర్శనానికి బయలుదేరాల్సి ఉంటుంది. అనంతరం చిలికా సరస్సును సందర్శిస్తారు. సతపద వద్ద సీ మౌత్ వరకు బోట్ రైడ్ ఉంటుంది. ఈ బోటి రైడ్‌కయ్యే ఖర్చులు ప్రయాణికులే చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇక, అక్కడినుండి తిరుగు ప్రయాణంలో అలర్నాథ్ ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం పూరీకి తిరిగి వెళ్లి హోటల్ కు చేరుకుంటారు. ఆ మరుసటి రోజు (మూడోరోజు) ఉదయం టిఫిన్ చేసి హోటల్‌లో చెక్ అవుట్ చేస్తారు. బ్రేక్ ఫాస్ట్ తర్వాత హోటల్ నుంచి చెక్-అవుట్ చేస్తారు. భువనేశ్వర్ పట్టణ టూర్ ఉంటుంది. ధౌలి స్థూపం, లింగరాజ్ ఆలయం, ఉదయగిరి, ఖండగిరి గుహలు, ముక్తేశ్వరాలయ సందర్శన ఉంటుంది. ఆ తర్వాత భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్ లేదా రైల్వే స్టేషన్‌లో పర్యాటకులను డ్రాప్ చేస్తారు. దీంతో ఈ టూర్ ప్యాకేజీ ముగుస్తుంది. ప్రయాణికులు ఇతర పూర్తి సమాచారం కోసంఒడిశా టూర్ ప్యాకేజీ బుక్కింగ్ అధికారికి వెబ్‌సైట్‌ను

## ఈ పత్రాన్ని కలిగి ఉంటే మీరు “ఆయుష్మాన్ కార్డ్” పొందుతారు: రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్స!




దల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాల కింద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నాయి. నిరుపేదలకు ఈ పథకాలు అందజేయాలనేది ప్రభుత్వ సంకల్పం. ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన-ముఖ్యమంత్రి యోజన ఈ పథకాలలో ఒకటి. దీని కింద ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తారు. ఈ ప్రయోజనాన్ని పొందేందుకు, ప్రజలు ఆయుష్మాన్ కార్డును పొందాలి, దీనికి అర్హత అవసరం. ఆయుష్మాన్ కార్డ్‌కు ఎవరు అర్హులు అనే సమాచారం ఇక్కడ ఉంది. ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ముఖ్యమంత్రి యోజన వంటి వాటిని తీసుకోండి. మీరు ఈ హెల్త్ ప్లాన్‌లో చేరడం ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్సను సద్వినియోగం చేసుకోవాలంటే, ముందుగా మీరు దీనికి అర్హులా కాదా అనేది తెలుసుకోవాలి. కాబట్టి ఈ పథకం యొక్క అర్హత జాబితా గురించి తెలుసుకుందాం. మీ వద్ద ఈ పత్రాలు ఉంటే ఈరోజే ఆయుష్మాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోండికార్డ్ హోల్డర్లుఅసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారుదినసరి కూలీగా పనిచేస్తున్న ప్రజలుగ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలునిరాశ్రయులైన లేదా గిరిజన ప్రజలుషెడ్యూల్డ్ కులాలు లేదా తెగలకు చెందిన వ్యక్తులుకుటుంబంలో వికలాంగులు ఉన్నవారు అర్హులు. ఎలా దరఖాస్తు చేయాలి?అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి సమీపంలోని పబ్లిక్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించవచ్చుఇక్కడకు వెళ్లడం ద్వారా, మీ అర్హత తనిఖీ చేయబడుతుంది మరియు మీకు సంబంధించిన పత్రాలు ధృవీకరించబడతాయిఅప్పుడు పరీక్ష సరైనదని తేలినప్పుడు, దరఖాస్తు చేయబడుతుంది. ఆయుష్మాన్ భారత్ యోజన కింద లభించే ప్రయోజనాలు, అర్హులైన మరియు ఆయుష్మాన్ కార్డు హోల్డర్ల గురించి ఆయన మాట్లాడారు. ఈ కార్డు ద్వారా మీరు ఆయుష్మాన్ యోజన కింద నమోదిత ఆసుపత్రిలో ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స పొందవచ్చు.

# తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు రోజులు వర్షాలే- భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు



తెలుగురాష్ట్రాల్లో రాజకీయ వేడితోపాటు సూర్యుడి వేడి కూడా తగ్గింది. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్లో వాతావరణం ఎలా ఉంటుంది?రాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్గఢ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది. వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్‌ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. తిరుమలలో కుండపోత...తిరుమలలో కుండపోత వాన వెంకటేశ్వర స్వామి భక్తులను ఇబ్బంది పెట్టింది. లోతట్టు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. అప్పటి వరకు ఉక్కపోతతో అల్లాడిపోయిన భక్తులు ఒక్కసారిగా చల్లటి వాతావరణం ఆవరించడంతో ఉపశమనం పొందారు. తెలంగాణలో వెదర్ చూస్తే...మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com